29-07-2025
మంగళవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 03 | సంచిక : 66 | పేజీలు : 8 | వెల : 5
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



# ఆత్మరక్షణ కోసమే ఆపరేషన్ సింధూర్

"భారత పౌరులను కాపాడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంటుంది. అందుకే మే 6, 7 తేదీలలో భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్' పేరుతో చారిత్రాత్మక సైనిక చర్యను చేపట్టింది. ఇది కేవలం ఒక సైనిక చర్య మాత్రమే కాదు. ఇది భారతదేశ సార్వభౌమత్వం, గుర్తింపు, దేశ పౌరుల పట్ల కేంద్ర ప్రభుత్వ బాధ్యత.

**న్యూఢిల్లీ, జూలై 28:**

పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సింధూర్ పై కేంద్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలియజేసింది. పహల్గాం దాడి అనంతరం జరిగిన పరిణామాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల సమయంలో చర్చ ప్రారంభించారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత ఆత్మరక్షణ కోసమే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ తెలిపారు. లోక్‌సభలో రాజ్‌నాథ్ ప్రసంగిస్తూ.. భారత సైనికులకు హ్యాట్సాఫ్. పహల్గామ్ ఉగ్రదాడి తరువాత సైనిక చర్య భారతదేశ సైనిక సామర్థ్యానికి, నిర్ణయాత్మక నాయకత్వానికి ప్రతీక అని అన్నారు. లోక్‌సభలో రక్షణ సింగ్ రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. "ఈ దేశ సరిహద్దులను కాపాడటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్న వీర సైనికులకు నమస్కరిస్తున్నాను. అదే సమయంలో భారతదేశ ఐక్యత, సమగ్రతను చాటి చెప్పేందుకు తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన అమరవీరులకు నేను శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. దేశ ప్రజల తరపున సైనికులందరికీ కృతజ్ఞతలు. ఎవరైనా సైన్యం గురించి మాట్లాడితే ఆచితూచి, ఆలోచించి మాట్లాడాలని " అన్నారు.రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. "భారత పౌరులను కాపాడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంటుంది. అందుకే మే 6, 7 తేదీలలో భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్' పేరుతో చారిత్రాత్మక సైనిక చర్యను చేపట్టింది. ఇది కేవలం ఒక సైనిక చర్య మాత్రమే కాదు. ఇది భారతదేశ సార్వభౌమత్వం, గుర్తింపు, దేశ పౌరుల పట్ల కేంద్ర ప్రభుత్వ ...మిగతాది 2 లో

# మద్యం మాఫియా!




- రెచ్చిపోతున్న కల్తీ మద్యం మాఫియా
- ఉప్పల్ లోని శ్రీకృష్ణా ఫార్మసీ నుంచి కల్తీ మద్యం తయారీకి అవసరమైన స్పిరిట్ సరఫరా

తెలంగాణ టూ ఆంధ్రా వయా తెలంగాణ సరిహద్దు గ్రామాలు.. ఇలా కల్తీ మద్యం మాఫియా రెచ్చిపోతోంది. తాజాగా సూర్యపేటలో ఏకంగా పంటపొలాలు తవ్వితే రెండు వేరు వేరు చోట్ల భారీగా కల్తీ మద్యం బాటిళ్లు బయటపడ్డాయి. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న వేళ కల్తీ సరకును ఇలా భూమిలో దాచి మరీ సిద్ధం చేశారా అనే అనుమానాలు బలపడుతున్నాయి. తెలంగాణకు సరిహద్దు జిల్లా సూర్యపేట కావడంతో ఈ ప్రాంతాన్ని అడ్డగా చేసుకున్న కల్తీ మద్యం కేటుగాళ్లు భారీ స్థాయిలో సరకు నిల్వ చేయడంతోపాటు ఆంధ్రాలోని వివిధ జిల్లాలకు ఇక్కడి నుంచి కల్తీ సరకు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

**నల్గొండ, జూలై 28:**

కల్తీ మద్యం మాఫియాను సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులలో కీలకంగా మారిన ప్రవీణ్ ఇచ్చిన సమాచారం ఆధారంగా రంగంలోకి దిగిన ఎక్సైజ్ పోలీసులు సూర్యపేటలోని మేళ్ల చెరువుకు సమీపంలోని వ్యవసాయ భూముల్లో జేసిబిలతో తవ్వకాలు చేపట్టారు. జేసీబీలతో భూమిని తవ్వుతున్నకొద్దీ కేసుల కల్తీ మద్యం బాటిళ్లు బయటపడ్డాయి. వేలాదిగా వివిధ బ్రాండ్ లకు చెందిన మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల అదుపులో ఉన్న మరో వ్యక్తి ఇచ్చిన సమాచారంతో దొండపాడు, రామాపురంలో తవ్వకాలు చేపట్టిన ఎక్సైజ్ శాఖ అధికారులకు కళ్లుచెదిరేలా మద్యం సీసాల డంప్ లు దర్శనమిస్తున్నాయి. భూమిని తవ్వుతున్న కొద్దీ కాటన్ల లో నిల్వ ఉంచిన కల్తీ మద్యం కంటపడుతోంది. 2014 ఎన్నికల సమయంలోనే ఇక్కడ భారీగా కల్తీ మద్యం భూమిలో దాచి ఉంచి, ఇక్కడి నుంచే తెలంగాణ, ఆంధ్రాలోని వివిధ జిల్లాలకు సరఫరా చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం. ముఖ్యంగా ఏపీలోని బెల్టు షాపులే టార్గెట్‌గా గతేడాది నుంచి కల్తీ మద్యం దందా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్నట్లుగా గుర్తించారు. ఇదిలా ఉంటే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లాలకు సరఫరా చేసేందుకు భారీగా కల్తీ మద్యం నిల్వ ఉంచడంతోపాటు, ...మిగతాది 2 లో

# 5 రోజుల్లో లక్ష కోట్లకు పైగా ఆవిరి

# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం

- ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్నప్రభుత్వం
- మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, జూలై 28 :**

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం అంటూ.. మేజర్ పంచాయతీల వరకే పరిమితమైన మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. గతంలో మద్యం అమ్మకాలపై విమర్శలు చేసిన హస్తం పార్టీ, అధికారం దక్కించుకున్న తర్వాత ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్నదని ధ్వజమెత్తారు. నాగు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని విమర్శించారు. మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునేందుకు కుట్ర పన్నుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.'నాడు కేసీఆర్ పాలనలో పల్లె, పల్లెకు ప్రగతి రథచక్రాలు. ప్రతి చేనుకు నీళ్లు.. ప్రతి చేతికి పని. ...మిగతాది 2 లో

# మాది పెట్టుబడుల ఫ్రెండ్లీ ప్రభుత్వం





- గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి
- విశాఖ పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ మంత్రికి ఆహ్వానం
- సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం భేటీ
- ఏపీలో హౌసింగ్, సబ్ సీ కేబుల్ రంగంలో పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్

**సింగపూర్, జూలై 28:**

గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు ...మిగతాది 2 లో

# ముగ్గురు పహల్గామ్ ఉగ్రవాదుల ఎన్‌కౌంటర్



**శ్రీనగర్, జూలై 28 :**

పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ పై పార్లమెంట్‌లో చర్చ జరగాల్సిన సమయంలో భారత ఆర్మ సంచలన ట్వీట్ చేసింది. ఆపరేషన్ మహదేవ్ ప్రారంభమైనట్లు ఇండియన్ ఆర్మీకి చెందిన చీనార్ కార్ప్స్ భారీ ఎన్ కౌంటర్ చేపట్టినట్లు వెల్లడించారు. శ్రీనగర్ లోని హర్వాన్ లిద్వాస్ జనరల్ ఏరియాలో కాంటాక్ట్ ను టార్గెట్ చేశామని ఆపరేషన్ ప్రోగ్రెస్ లో ఉందని తెలిపారు. ఉగ్రవాదుల అంతు చూసేందుకు భారత ఆర్మీ తాజాగా చేపట్టిన చర్యకు ఆపరేషన్ మహదేవ్ అని పేరు పెట్టారు.పహల్గామ్ ఉగ్రవాదులు (ది రెసిస్టెన్స్ ఫ్రంట్ టెర్రరిస్టులు) తలదాచుకున్న శిబిరాలను భారత సైన్యం కనిపెట్టి చుట్టుముట్టారు. తరువాత లిద్వాస్ జనరల్ ఏరియాలో భారీ ఎన్ కౌంటర్ జరుగుతోందని తెలిపారు. భారత ఆర్మీ ఎన్ కౌంటర్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఆత్మరక్షణ కోసమే.. సింధూర్

బాధ్యత. అదే సమయంలో ఉగ్రవాదంపై భారత విధానానికి ఒక ప్రభావవంతమైన ప్రదర్శన" అని పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్ నిర్వహించడానికి ముందు, భారత సైన్యం ప్రతి అంశాన్ని లోతుగా అధ్యయనం చేసింది. మాకు చాలా చాయిస్‌లు అందుబాటులో ఉన్నాయి, కాని ఉగ్రవాదులు, వారి స్థావరాలకు ఎక్కువ నష్టం కలిగించాలని నిర్ణయం తీసుకున్నాం. వఅదే సమయంలో పాకిస్తాన్ పౌరులకు ఎటువంటి నష్టం జరగకుండా ఉండేలా ఉగ్రవాద శిబిరాలను ఎంపిక చేసి నాశనం చేశాం" అని అన్నారు."భారత సైన్యం చేసిన ఈ ఖచ్చితమైన చర్యలో 9 ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, ఈ సైనిక చర్యలో 100 మందికి పైగా ఉగ్రవాదులు, వారికి శిక్షణ ఇచ్చే వారు, ఉగ్ర స్థావరాల నిర్వాహకులు మరణించారు. వీరిలో ఎక్కువ మంది జైషే మహ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిద్దీన్ వంటి ప్రమాదకర ఉగ్రవాద సంస్థలకు చెందినవారు ఉన్నారు. మరోవైపు వీరికి పాకిస్తాన్ సైన్యంతో పాటు ISIతో ప్రత్యక్ష సంబంధాలు, మద్దతు ఉన్నాయని" రాజ్‌నాథ్ అన్నారు. "ధర్మాన్ని కాపాడుకోవడానికి సుదర్శన చక్రాన్ని ఎంచుకోవాలని శ్రీకృష్ణుడి నుంచి మనం నేర్చుకున్నాము. 2006 పార్లమెంటు దాడి, 2008 ముంబై దాడులను భారత్ చూసింది. ఇప్పుడు ఇక చాలు అని చెప్పి సుదర్శన చక్రాన్ని సెలక్ట్ చేసుకున్నాం. మనతో సమానంగా ఉన్నవారిపై యుద్ధం చేయాలి. అయితే ప్రేమ, శత్రుత్వం ఒకే స్థాయిలో ఉండాలని గోస్వామి తులసీదాస్ చెప్పారు. అదే సింహం కప్పను చంపితే, అది మంచి సందేశాన్ని ఇవ్వదు. మన ఆర్మీ, సాయుధ దళాలు సింహాల్లాంటివారు..." జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా భారత ఆర్మీ ఆపరేషన్ మహదేవ్ చేపట్టింది. ఆర్మీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారని ఓ ప్రకటనలో తెలిపారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైన్యం ఎన్నో జాగ్రత్తలు తీసుకుంది. పీఓకే, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. 7 ఉగ్రవాద స్థావరాలు పూర్తిగా నేలమట్టం అయ్యాయి. ఆపరేషన్ సిందూర్ కేవలం 22 నిమిషాల్లోనే ముగిసింది. కానీ ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ సైన్యం మనపై ప్రతీకార దాడులకు దిగింది. మన దాడుల్లో పాక్ గడ్డపై ఓ మిస్సైల్ లాంచింగ్ స్టేషన్ ధ్వంసమైంది. మన వాయుసేన పరాక్రమంతో పాక్ వణికిపోయింది. త్రివిధ దళాలు సమన్వయంతో సాగించిన దాడులకు పాక్ వద్ద సమాధానం లేకపోయింది. దాంతో కాళ్లబేరానికి వచ్చింది. అదీ పాక్ చరిత్ర. ఉగ్రవాదాన్ని పాక్ పెంచి పోషిస్తోందనడానికి అదే బలమైన నిదర్శనం. 1999లో శాంతిని కోరుతూ అటల్ బిహారీ వాజ్ పేయి లాహోర్ యాత్ర చేపట్టారు. కానీ ఆనాడు వాజ్ పేయి కఠిన నిర్ణయం తీసుకుని ఉంటే పాకిస్థాన్ ఆ మర్నాటి సూర్యోదయం చూసేది కాదు.

## ఇందిరమ్మ రాజ్యంలో... మద్యం

ఇంటింటికి తాగునీళ్లు.. ఆడబిడ్డలకు తప్పిన ఇబ్బందులు. నాడు ప్రగతిబాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని నిందలు. నేడు పల్లె, పల్లెలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునే కుట్ర. అన్ని రంగాలలో తెలంగాణ ప్రగతిని దెబ్బతీసి .. ఇప్పుడు తీరిగ్గా ఆదాయం కోసం మద్యం అమ్మకాలను నమ్ముకున్న అసమర్థ కాంగ్రెస్ సర్కార్.ఏడాది క్రితం సగటున ఒక వ్యక్తి మద్యం కోసం చేసే ఖర్చు రూ.897. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సగటున ఒక వ్యక్తి మద్యం మీద చేస్తున్న ఖర్చు రూ.1623కు పెరిగింది. లైసెన్స్ గడువు మూడేళ్లకు పెంచి, దరఖాస్తు ధర రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయం. నాడు మద్యం అమ్మకాలపై విమర్శలు, నేడు అధికారం దక్కించుకుని ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్న కాంగ్రెస్ సర్కార్. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం. పాలన గాలికి.. ప్రగతి కాటికి' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## మాది పెట్టుబడుల ఫ్రెండ్లీ ప్రభుత్వం

భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్ లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తుచేశారు. సింగపూర్‌ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు.

ఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్ ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## పహల్గామ్ ఉగ్రవాదుల ఎన్ కౌంటర్

ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబు తల్హా అనే ఉగ్రవాదులు హతమయ్యారని సమాచారం. ఒక్కో ఉగ్రవాదిపై రూ.20 లక్షల రివార్డు ఉంది. అయితే వారు పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న టెర్రరిస్టులు అని ప్రచారం జరుగుతోంది. ఆపరేషన్ సిందూర్ పై ఈ రోజు లోక్ సభలో సోమవారం చర్చ జరగాల్సి ఉండగా.. ప్రతిపక్షాల ఆందోళనలతో ఉదయం నుంచి సభ వాయిదా పడుతోంది. ఈ సమయంలో భారత సైన్యం ఆపరేషన్ మహదేవ్ ను చేపట్టి ఉగ్రవాదులను హతం చేస్తుందని అధికారిక సమాచారం బయటకు రావడంతో ఉత్కంఠ దేశవ్యాప్తంగా నెలకొంది. జమ్మూకాశ్మీర్‌లోని లిద్వాస్ ప్రాంతంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను ఏరివేసేందుకు భారత సైన్యం సోమవారం నాడు ఆపరేషన్ మహాదేవ్ ప్రారంభించింది. భారత సైన్యానికి చెందిన చీనార్ కార్ప్స్ X లో ఒక పోస్టులో, "ఓపి మహాదేవ్. జనరల్ ఏరియా లిద్వాస్‌లో కాంటాక్ట్ అయ్యారు. ఈ ఆపరేషన్ కొనసాగుతోందని" ఆర్మీ పేర్కొంది. ఏప్రిల్ 22వ తేదీన శ్రీనగర్ లోని బైసరన్ లోయలోని పహల్గాంలో పర్యాటకులు లక్ష్యంగా ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఓ నేపాల్ వ్యక్తి సహా 26 మంది అమాయకులు చనిపోయారు. తరువాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్తాన్, పీఓకేలోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారత ఆర్మీ మే నెలలో దాడి చేసి అంతా నేటమట్టం చేసింది. మరికొన్ని ఉగ్రస్థావరాలను సైతం ధ్వంసం చేస్తామని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం అదే సమయంలో స్పష్టం చేసింది.

## కల్తీ మద్యం మాఫియా

మద్యం తయారీకి ఉపయోగించే 14వేల లీటర్ల స్పిరిట్ స్వాధీనం చేసుకున్నారంటే ఎంతలా కల్తీ మద్యం తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడిగా సరఫరా జరుగుతోందో అర్థం చేసుకోవచ్చు.ఇంతలా మందుబాబుల ప్రాణాలు తీసే ఈ కల్తీ మద్యం హైదరాబాద్ కేంద్రంగా తయారవుతున్నట్లుగా గుర్తించారు. ఉప్పల్ లోని శ్రీకృష్ణా ఫార్మసీ నుంచి కల్తీ మద్యం తయారీకి అవసరమైన స్పిరిట్ సరఫరా చేస్తున్నట్లు తేలింది. ఈ ఫార్మసీ నుంచి నవ్వా ఎజెన్సీ స్పిరిట్ కొనడంతోపాటు గుట్టుచప్పుడు కాకుండా రైస్ మిల్లులను అడ్డగా చేసుకుని కల్తీ మద్యం తయారు చేస్తున్నట్లుగా గుర్తించారు. సుమారుగా 180 ప్రముఖ బ్రాండ్లకు చెందిన మద్యాన్ని కల్తీ చేయడంతోపాటు, దాదాపు అదే బ్రాండ్‌ను పోలి ఉండేలా మద్యం తయారు చేసి బెల్టు షాపులకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు.ప్రమాదకరమైన రెక్టిఫైడ్ స్పిరిట్ ను మద్యం తయారిలో వాడటంతోపాటు, ఎంత మోతాదులో స్పిరిట్ కలపాలి అనేదాని కోసం ప్రత్యేకంగా మిషన్ ఏర్పాటు చేసుకుని స్పిరిట్ 25 శాతం ఉండేలా కల్తీ సరకు తయారు చేస్తున్నారు. బాటిల్ కు రెండు వైపులా లేబుల్ వేయడం , మూతలు ఫిక్స్ చేయడం ఇలా దాదాపు ఒరిజినల్ ను తలపించేలా మద్యం తయారు చేస్తున్నారు. కల్తీ మద్యం మాఫియాకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే పరారీలో ఉన్న మరో నలుగురి కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి.

# 5 రోజుల్లో లక్ష కోట్లకు పైగా సంపద ఆవిరి

**స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొని ఉంటాయి. ఏ స్టాక్ ఎప్పుడు పెరుగుతుందో ముందుగానే మనం ఊహించలేం. మార్కెట్లపై సరైన అవగాహన ఉన్నప్పుడే.. ఆయా కంపెనీల నుంచి వచ్చే ప్రకటనలు, ప్రణాళికలు, పెట్టుబడి వ్యూహాలు, ఫలితాలు ఇలా ఇవన్నీ స్టాక్ గమనంతో పాటు స్టాక్ మార్కెట్ గమనాన్ని కూడా నిర్దేశిస్తుంటాయి. అందుకే జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి. ఇంకా సరైన సమయంలో సరైన కంపెనీ స్టాక్‌ను నిపుణుల సలహాతో ఎంచుకోవాలి. ఇదే సమయంలో షార్ట్ టర్మ్‌లోనే లాభాలు రావాలని కూర్చోవద్దు. ఓపిక ఉండాలి. దీర్ఘ కాలంలోనే బంపర్ రిటర్న్స్ వస్తుంటాయని నిపుణులు ఎప్పుడూ చెబుతుంటారు.**




గత కొంత కాలంగా దేశీయ స్టాక్ మార్కెట్లు నేలచూపులు చూస్తున్నాయి. గత వారం షేర్ మార్కెట్లో గణనీయమైన హెచ్చుతగ్గులు నమోదయ్యాయి. ముఖ్యంగా సెన్సెక్స్ టాప్10 జాబితాలోని పలు కంపెనీల పెట్టుబడిదారులు నష్టాలను చవిచూశారు. మార్కెట్ విలువ పరంగా దేశంలోనే అతిపెద్ద సంస్థ అయిన ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు టాటా గ్రూప్‌కు చెందిన టీసీఎస్, ఎల్ఐసీ వంటి సంస్థలకు గత వారం నిరాశజనకంగా ముగిసింది. అయితే ఈ పతనంలో రిలయన్స్ పెట్టుబడిదారులు అతిపెద్ద షాక్‌ను చవిచూశారు. కేవలం 5 పని దినాల్లో వారి సంపద రూ.లక్ష కోట్లకు పైగా తగ్గింది.వరుస సెషన్లలో పతనం దిశగానే సాగుతున్నాయి. ఇన్వెస్టర్లు తీవ్ర ఒత్తిడితో ఆయా షేర్లను విక్రయిస్తుండటం కారణంగా స్టాక్స్ పడిపోతుండటంతో పాటు వారు కూడా నష్టాల్ని ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు, కార్పొరేట్ కంపెనీల బలహీనమైన త్రైమాసిక ఫలితాలకు తోడు.. యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ కఠిన నిర్ణయాలు ఇందుకు కారణంగా నిలుస్తున్నాయి.ఇక గత వారం కూడా సూచీలు భారీగానే పడిపోయాయి. బీఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 294.64 పాయింట్లు పడిపోయింది. ఈ క్రమంలోనే చాలా స్టాక్స్ పడిపోగా.. దేశంలో మార్కెట్ విలువ పరంగా టాప్10 కంపెనీల్లో 6 కంపెనీల విలువనే ఏకంగా రూ. 2.22 లక్షల కోట్లు తగ్గడం గమనార్హం. ఇందులో దిగ్గజ పారిశ్రామిక వేత్త ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ టాప్‌లో ఉంది. రిలయన్స్ సంస్థ ఎం క్యాప్ 5 రోజుల వ్యవధిలో ఏకంగా రూ. 1.14 లక్షల కోట్లు తగ్గగా ఇప్పుడు అది రూ. 18.83 లక్షల కోట్లకు దిగొచ్చింది. ఆ తర్వాత ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ఉంది. ఇన్ఫీ మార్కెట్ విలువ గత వారం రూ. 29 వేల కోట్లకుపైగా తగ్గగా ప్రస్తుతం ఎం క్యాప్ రూ. 6.29 లక్షల కోట్లుగా ఉంది. ఇదే సమయంలో ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ. రూ. 23 వేల కోట్ల పతనంతో రూ. 5.60 లక్షల కోట్లకు దిగొచ్చింది. ఇక టీసీఎస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 20 వేల కోట్లు తగ్గి రూ. 11.34 లక్షల కోట్లకు పడిపోయింది. బజాజ్ ఫైనాన్స్ ఎం క్యాప్ రూ. 17 వేల కోట్లు తగ్గింది. హిందుస్థాన్ యూనిలివర్ మార్కెట్ విలువ రూ. 17 వేల కోట్లు పడిపోయింది.వీటికి భిన్నంగా మరో 4 కంపెనీల విలువ అమాంతం పెరిగింది. ఫలితాల్లో ఈ కంపెనీలు అంచనాల్ని మించగా.. షేర్లు పెరిగాయి. ఇందులో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ టాప్‌లో నిలిచింది. ఈ బ్యాంక్ మార్కెట్ విలువ రూ. 37 వేల కోట్లు పెరిగి రూ. 15.38 లక్షల కోట్లకు ఎగబాకింది. ఐసీఐసీఐ బ్యాంకు ఎం క్యాప్ రూ. 35 వేల కోట్లు పెరగడంతో రూ. 10.53 లక్షల కోట్లుగా ఉంది. భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ రూ. 20 వేల కోట్లు పెరిగి రూ. 11.04 లక్షల కోట్ల వద్ద ఉంది. అంతకుముందు వారం ఇది మార్కెట్ విలువలో టీసీఎస్‌ను మించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ తగ్గింది. ఎస్బీఐ ఎం క్యాప్ రూ. 9 వేల కోట్లు పెరిగి రూ. 7.44 లక్షల కోట్లకు చేరింది.స్టాక్ మార్కెట్ లో వచ్చిన పతనం కారణంగా బే స్టాక్ ఎక్స్ఛేంజ్‌ని 30 షేర్ల సెన్సెక్స్ 294.64 పాయింట్ల నష్టాన్ని నమోదు చేసింది. ఈ పరిణామంలో సెన్సెక్స్ టాప్10లో 6 కంపెనీల మార్కెట్ క్యాప్ సంయుక్తంగా రూ.2.22 లక్షల కోట్ల భారీ పతనాన్ని చవిచూసింది. ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్, టీసీఎస్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్ఐసీ వంటి దిగ్గజ సంస్థలు ఉన్నాయి. అయితే ఈ పతనంలో కూడా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ సహా నాలుగు సెన్సెక్స్ కంపెనీల మార్కెట్ విలువ పెరిగి పెట్టుబడిదారులకు ఊరటనిచ్చింది.గత కొన్ని వారాలుగా దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ మార్కెట్ క్యాప్ తగ్గినప్పటికీ ఇది ఇప్పటికీ దేశంలో అత్యంత విలువైన కంపనీల జాబితాలో నంబర్ 1 స్థానంలో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. దీని తర్వాత వరుసగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, భారతి ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐ, ఇన్ఫోసిస్ , బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్ఐసీ ఉన్నాయి. మార్కెట్ ఒడిదుడుకులు ఉన్నప్పటికీ రిలయన్స్ తన స్థానాన్ని నిలబెట్టుకోవడం విశేషం.

## కొత్తగా రేషన్ కార్డు వచ్చిన వారికి గుడ్‌న్యూస్



■ త్వరలోనే అందుబాటులోకి ఆ సేవలు

జయభేరి, హైదరాబాద్ ;

తెలంగాణలో కొత్తగా రేషన్ కార్డులు పొందిన కుటుంబాలకు త్వరలో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయంపై వైద్య, ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు రేషన్ కార్డుల్లో నమోదైన కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందుతున్న సంగతి తెలిసిందే. అయితే 2025 జనవరి 1 నాటికి రాష్ట్రంలో ఉన్న మొత్తం 89.95 లక్షల రేషన్ కార్డులకు అనుబంధంగా 2.81 కోట్ల మంది పేర్లు ఆరోగ్యశ్రీ పోర్టల్‌లో నిక్షిప్తమయ్యాయి. వీరికి నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా నిబంధనల మేరకు ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి.

**కొత్తగా 6 లక్షల కార్డులు:**

30 లక్షల మందికి అవకాశం. ఈ ఏడాది జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు సుమారు 6 లక్షల కొత్త కార్డులు జారీ కాగా, వాటితో కలిసి మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 95.56 లక్షలకు చేరుకుంది. ఇందులో కొత్తగా చేరిన లబ్ధిదారుల సంఖ్య 30 లక్షలు. వీరి వివరాలు త్వరలో ఆరోగ్యశ్రీ పోర్టల్‌లోకి ఎక్కించనున్నట్లు అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను తగిన ఆదేశాలు జారీ చేశారు.

**10.72 లక్షల మందికి సేవలు: రూ.1,590 కోట్ల బిల్లులు చెల్లింపు.**

డిసెంబరు 2023లో ప్రభుత్వం మారిన తర్వాత ఆరోగ్యశ్రీ సేవల వినియోగం మరింత పెరిగింది. మంత్రి దామోదర వెల్లడించిన వివరాల ప్రకారం, కొత్త ప్రభుత్వ పాలనలో ఇప్పటివరకు 10.72 లక్షల మందికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు లభించాయి. ఈ సేవల కోసం ప్రభుత్వం ఆసుపత్రులకు మొత్తం రూ.1,590 కోట్లకు పైగా బిల్లులు చెల్లించినట్లు తెలిపారు.

**ప్రైవేట్ ఆసుపత్రులు ఆసక్తితో ముందుకు:**

ప్రతి నెలా సగటున రూ.100 కోట్ల వరకు ప్రభుత్వం బిల్లుల చెల్లింపులు చేయడంతో ప్రైవేట్ ఆసుపత్రులు కూడా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌లో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం 461 ప్రైవేట్ మరియు కార్పొరేట్ ఆసుపత్రులు ఈ సేవలు అందిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన అన్ని ఔషధాలు కూడా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.




## గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న కడారి నిత్యశ్రీ

■ ఆడపిల్లలు సమాజంలో చదువుకోవాలని సూచించిన నిత్య

■ నిరంతరం చదువుతూనే సమాజాన్ని మేల్కొల్పాలని హితవు

■ జీవితంలో ఐఏఎస్ కావడమే లక్ష్యమని వెల్లడి

జయభేరి, వెస్ట్ మారేడుపల్లి :



2022 నుంచి 25 వరకు జరిగిన గ్రాడ్యుయేషన్ చదువులో ఉత్తీర్ణతను సాధించి న కడారి నిత్యశ్రీ.. బిఎ లో ఈపిపి తీసుకొని ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్ బెస్ట్ మారేడుపల్లిలో గల కస్తూరిబా డిగ్రీ మరియు పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్ లో అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా కాలేజీకి సంబంధించిన యాజమాన్యం కడారి నిత్యశ్రీని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కడారి నిత్యశ్రీ జయభేరి న్యూస్ తో మాట్లాడుతూ.. ఆడపిల్లకి చదువు ఉంటేనే జీవితంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించి ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకునే మనస్తత్వం ఏర్పడుతుందని అందుకు తన తండ్రి కడారి శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్ట్ జయభేరి న్యూస్ లో పనిచేస్తున్న సందర్భంగా తండ్రి ఆశయాలను సాధించాలని ఆకాంక్ష ఉందని తెలిపారు. పలువురు స్నేహితులు ఈ కార్యక్రమంలో పాల్గొని కాలేజీ యాజమాన్యం మంచి శుభాకాంక్షలు అందించారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన దేవరకొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం
- బిఆర్ఎస్ పార్టీ హయాంలో వచ్చిన నిధులకు మరోసారి శంకుస్థాపన
- ఆరు గ్యారంటీ లు అమలు చేయరు కానీ ప్రజా ధనాన్ని ఇలా లూటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు
- కాంగ్రెస్ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదు.
- ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కోపంగా ఉన్నారు.
- ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.
- కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి మోసం చేసినందుకు తగిన గుణపాఠం చెప్పాలి
- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జయభేరి, దేవరకొండ :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో కొండమల్లేపల్లి మండలంలోని చింతచెట్టు తండా, వద్యా తండా, జేత్య తండా,పుల్ సింగ్ తండాలకు చెందిన 200మంది దేవేందర్ నాయక్ సమక్షంలో యువకులు,రైతులు, మహిళలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన దేవరకొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం అని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ హయాంలో వచ్చిన నిధులకు మరోసారి శంకుస్థాపన చేశారు అని ఆయన పేర్కొన్నారు.ఆరు గ్యారంటీ లు అమలు చేయరు కానీ ప్రజా ధనాన్ని ఇలా లూటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు అని ఆయన అన్నారు.దేవరకొండలో కోటి రూపాయల ప్రజా ధనం వృధా చేశారు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదు అని ఆయన తెలిపారు.ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కోపంగా ఉన్నారు అని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని గుర్తు చేయాలి అని కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి మోసం చేసినందుకు తగిన గుణపాఠం చెప్పాలి కోరారు.సంక్షేమంలో స్వర్ణయుగంలాగా కేసీఆర్ పాలన సాగింది అని ఆయన గుర్తు చేశారు.73 వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేసిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు.ఏ కారణం చేత రైతు చనిపోయినా ఆ కుటుంబం రోడ్డున పడొద్దని ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 5 లక్షల రూపాయలతో రైతుబీమాను అమలు చేశారు అని ఆయన అన్నారు .200 వృద్ధాప్య పింఛన్ ను 2 వేలకు, 500 వికలాంగుల పెన్షన్ ను 6000 కు పెంచారు.

తెలంగాణ ఏర్పడే నాటికి వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే 12వ స్థానంలో ఉన్న తెలంగాణను పంజాబ్, హర్యానాను వెనక్కి నెట్టి 2022 నాటికి దేశంలోనే నంబర్ వన్ గా నిలబెట్టిన నాయకుడు కేసీఆర్.ఒక్క వ్యవసాయంలోనే కాదు తలసరి ఆదాయంలోనూ తెలంగాణ నంబర్ వన్.2014లో తలసరి ఆదాయంలో భారత దేశంలో తెలంగాణ ర్యాంకు 14. 2022 నాటికి తలసరి ఆదాయంలో భారత దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ ఎదిగింది. రాష్ట్రంగా ఏర్పడే నాటికి లక్షా 12 వేల రూపాయలుగా ఉన్న తెలంగాణ తలసరి ఆదాయం 2022 నాటికి మూడు లక్షల 57 వేల రూపాయలకు పెరిగిందంటే కేసీఆర్ నాయకత్వ సత్తా నే కారణం.తెలంగాణలో కేవలం ఐదు మెడికల్ కాలేజీలు ఉంటే కేసీఆర్ గారు 33 మెడికల్ కాలేజీలను ప్రారంభించారు. 200 గురుకుల పాఠశాలను 1022కు పెంచారు అని ఆయన తెలిపారు.దేశంలో 150 మెడికల్ కాలేజీలు ప్రారంభించిన మోడీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదు అని ఆయన అన్నారు.ఐఐటీ, ఐఐఎం, ఎన్ఐటీల తోపాటు ప్రతిష్టాత్మకమైన ఏ కేంద్ర విద్యాసంస్థలను కూడా మోడీ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పాటు చేయలేదు అని ఆయన గుర్తు చేశారు.

ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో అన్ని రంగాల్లో సమగ్ర, సమతుల్య, సమీకృత, సమ్మిళిత అభివృద్ధిని సాధించారు.ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. కాంగ్రెస్ చేసినట్టు ఒక్క ప్రాజెక్టునే 40 సంవత్సరాల పాటు కట్టకుండా ఒక తపస్సు లాగా దీక్ష, నిబద్ధతతో నాలుగేళ్లలోనే ప్రపంచంలోని అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ పూర్తిచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టును బద్నామ్ చేశాక నోటికి వచ్చిన వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టారు అని ఆయన గుర్తు చేశారు.మొదటి సంవత్సరమే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ రెచ్చగొట్టారు. ఊర్లలోకి పంపించి వృద్ధులు రైతులను మభ్యపెట్టారు. కేసీఆర్ ఇచ్చిన దానికంటే ఎక్కువ ఇస్తామని ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించారు. మోసం చేసి అధికారంలోకి వచ్చారు. కుట్ర పూరితంగా తెలంగాణ ప్రజల మనసులో ఖరాబ్ చేశారు అని ఆయన తెలిపారు.20 నెలల నుంచి తెలంగాణ ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 50 వేల రూపాయలు బాకీ ఉంది. ఏడు లక్షల తులాల బంగారం బాకీ ఉంది అని ఆయన తెలిపారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకుడైన అధికారులైనా ప్రజా తీర్పుకు భయపడతారు, అందుకే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులను గెలిపించుకోవాలని కోరారు. గోదావరి నీళ్లను ఎత్తుకుపోయే కుట్రలను ప్రజలకు వివరిస్తూనే బీఆర్ఎస్ మీద జరుగుతున్న దాడిని ఎండగట్టాలి అని ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారు యువ నాయకులు నేనావత్ దేవేందర్,మాజీ సర్పంచ్ బద్దు నాయక్ ,మాజీ ఉప సర్పంచ్ భాగ్యమ్మ,PACS డైరెక్టర్ లక్ష్మీపతి, రమావత్ శివ,తదితరులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో PACS ఛైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమావత్ దశ్రు నాయక్, రైతు బంధు మాజీ అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రమావత్ తులిసిరం రామ్ నాయక్, పెద్దిశెట్టి సత్యం,మాజీ సర్పంచులు పేట రమేష్, బలరాం,పురుషోత్తం నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## సి ఐని సన్మానించిన మెడికల్ షాప్ యూనియన్ నాయకులు




**జయభేరి, వెంకటాపురం :**

వెంకటాపురం సిఐగా బాధ్యతలు స్వీకరించిన ముత్యం రమేష్ ను వెంకటాపురం మెడికల్ షాప్ యూనియన్ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మెడికల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బచ్చు.పూర్ణ చంద్రరావు, వెంకటాపురం మండలం అధ్యక్షులు పట్ల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి,సహాయ కార్యదర్శి రాంబాబు, ఉపాధ్యక్షులు అంకారావు, నరహరి,సభ్యులు, జోగారావు, వెంకటేశ్వర్లు, కిషోర్, రమేష్ జయసింహ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**జయభేరి, వెంకటాపురం :**

కుటుంబ పెద్దను కోల్పోయి అనాథలుగా మారిన వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామానికి చెందిన రేగా బక్కయ్య కుటుంబాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు,బీసీ సంక్షేమ సంఘం మండల కార్యదర్శి బట్టా నాగేందర్ లు పరామర్శించి 3000 రూపాయల నగదుతో పాటు 50 కిలోల బియ్యం బస్తా ను అందచేసి చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.కాగా తండ్రి కోల్పోయి అనాథలుగా మారిన కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయం అందించినందుకు గానూ గ్రామస్తులు, పలువురు దాతలను అభినందిస్తున్నారు. కార్యక్రమంలో పొనగంటి కృష్ణారావు,సోలం సుధాకర్,మంచెర్ల నాగరాజు,బంద రాములు, బట్ట మోహన్రావు,దర్రాజు కృష్ణమూర్తి,కుంట సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ డెవలపర్‌గా రాంకీ సంస్థను తొలగించాలి

- కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన సిపిఎం నేతలు

**జయభేరి, పరవాడ:**

పరవాడ ఫార్మాసిటీలోని డెవలపర్‌గా ఉన్న రాంకీ యాజమాన్యం కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రోజెక్టు (సిడబ్ల్యుఎంపీ) లో ఫార్మా ఘన వ్యర్థపదార్థాలను నిల్వ చేయడం నిబంధనలకు విరుద్ధం. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. రాంకీకి ఉన్న ల్యాండ్ ఫిల్ నిండిపోతే సిడబ్ల్యుఎంపీ లోనే అక్రమంగా వేలాది టన్నులు వ్యర్థ పదార్థాలను నిల్వ ఉంచడం వలన సమీపంలో ఉన్న గ్రామాలు పరవాడ, తానాం గ్రామాలు మరింత కాలుష్యాన్ని గురవుతున్నాయి. దీనికి తోడు రాంకీ యాజమాన్యం ఇప్పటికే సమీపంలో ఉన్న చెరువులు ఊర చెరువు, పెద్ద చెరువు, సన్యాసి చెరువు, మొల్లోడుగెడ్డల్లోకి వ్యర్థ రసానికి జలాలను విడుదల చేస్తుంది. ఈ అక్రమాలపై, కాలుష్య నియంత్రణపై నిబంధలకు విరుద్ధంగా వ్యవహరిచడంతో ఇప్పటికే నేషనల్ గ్రీన్‌ట్రిబ్యునల్‌లో కేసు కూడా వేయడం జరిగింది. ఇది విచారణలో ఉంటుండగానే రాంకీ యాజమాన్యం భరితెగించి తన ఇష్టానుసారంగా ఫార్మాసిటీని, పరిసర గ్రామాల ప్రజల జీవితాలతో ఆటలాడుతోంది. దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యంత ప్రమాదకరమైన ఘన వ్యర్థాలను ల్యాండ్ ఫీల్డ్ లో మాత్రమే నిలవంచవలసింది పోయి గతంలో ల్యాండ్ ఫీల్డ్ కోసం కేటాయించిన స్థలం ల్యాండ్ ఫీల్డ్ పనికిరాదని ప్రభుత్వం నుండి అనుమతులు నిరాకరిస్తే అదే స్థలంలో ఈ కాలంలో రాంకీ యాజమాన్యం అక్రమంగా ఘన వ్యర్థాలను నిల్వ ఉంచే ప్రక్రియ చేపట్టడం దుర్మార్గమని అన్నారు. కాలుష్యనియంత్రణ మండలి అధికారులు రాంకీ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చినా, రాంకీ యాజమాన్యం పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నదన్నారు. రాంకీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు లేఖలో కోరారు . ప్రభుత్వం, అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు.

# సమాచార హక్కు చట్టం ప్రతి సామాన్య మానవుడు హక్కు

- సమాచార హక్కు చట్టం మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చెయ్యాలి
- కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన సమాచార చట్టం రక్షణ సమితి సభ్యులు



**జయభేరి, దేవరకొండ :**

సమాచార హక్కు చట్టం2005 మానిటరింగ్ కమిటీ సభ్యులను ఏర్పాటు చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అనంతరం సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో సమాచార హక్కు చట్టం మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని అదే విధంగా వారికి కమిటీ పట్ల దరఖాస్తు చేసుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని వారు కోరారు. అదే విధంగా సమాచార హక్కు చట్టం ప్రభుత్వ అధికారుల పారదర్శక జవాబుదారీతనాన్ని పెంపొందించుటకు జిల్లా వ్యాప్తంగా పటిష్టంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తద్వారా సమాచార హక్కు చట్టం ప్రతి సామాన్య మానవుడు అందుబాటులో ఉంటుందని వారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన బోర్డులను ఏర్పాటు చేసి సంబంధిత సమాచారానికై సంప్రదించాల్సిన చరవాణి నెంబర్లను కూడా అందులో పొందుపరచాలని ప్రతి రెండు నెలలకు ఒకసారి సమాచార హక్కు చట్టంపై సమీక్ష నిర్వహించి పటిష్టంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వల్ల సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంచడంతో పాటు ప్రభుత్వ అధికారులను జవాబుదారీతనం పెరిగి పాలనలో పారదర్శక సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామస్థాయి సెక్రెటరీ నుండి రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించి బాధ్యతాయుతంగా సమాచారం కోరితే సమాచారం ఇవ్వవలసిందిగా చట్ట ప్రకారం కోరిన వారికి తప్పక సమాచారం ఇచ్చే విధంగా అధికారులకు అవగాహన కల్పించాలని వారు కోరారు. వారితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో




**జయభేరి, తుర్కపల్లి, జూలై 28 :**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని రిజిస్టర్లను, చిన్నపిల్లలకు అందజేసే కోడి గుడ్డను, బియ్యాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పీహెచ్సీ సబ్ సెంటర్ ను, ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తునికి సులోచన, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గిరిజన మహిళ డిగ్రీ కళాశాల యందు స్పాట్ అడ్మిషన్స్




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ తెలంగాణ రాష్ట్ర గిరిజన మహిళ డిగ్రీ కళాశాల యందు స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నవి. ఇంటర్ పూర్తి చేసిన గిరిజన(ST) విద్యార్థినులకు ఇది ఒక సదవకాశం. స్పెషల్ దోస్త్ ఓపెన్ అయిన సందర్భంలో తమ దోస్త్ ఐడి రిజిస్ట్రేషన్ చేయించుకొని, ఇంటర్ పూర్తి చేసినటువంటి విద్యార్థినీలు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో దేవరకొండ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల లో స్పాట్ అడ్మిషన్స్ తీసుకోగలరని, వెంటనే తమ సీటు నమోదు కాపాడుతుందని, ఈ అవకాశం ఈనెల 31 తో ముగియనుందని, కావున ఈ సదవకాశాన్ని ఇంటర్ పూర్తి చేసుకున్న ప్రతి గిరిజన విద్యార్థిని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ హరిప్రియ తెలియజేశారు.

# ఓట్ల కోసం వచ్చే నాయకుడు కావాలా.. పనిచేసే నాయకుడు కావాలా...

- జూబ్లీ హిల్స్ స్వతంత్ర అభ్యర్థి సల్మాన్ ఖాన్

**జయభేరి, హైదరాబాద్:**

జూబ్లీహిల్స్ ఇండిపెండెంట్ అభ్యర్థి సల్మాన్ ఖాన్ హెచ్ వై సి లో బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ , వివిధ పార్టీల కార్యకర్తలు భారీగా చేరారు. వారందరికి సల్మాన్ ఖాన్ హెచ్ వై సి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ. నేను ఏ పార్టీ కి లొత్తును కాను. ప్రజల సంక్షేమం నా ఎజెండా. నెలరోజులుగా జూబ్లీహిల్స్ పర్యటన చేస్తున్నాను. బిఆర్ఎస్.బీజేపీ. కాంగ్రెస్. పార్టీలకు ఓట్లు కావాలి. ఓట్ల కోసం వచ్చే నాయకుడు కావాలా. పనిచేసే నాయకుడు కావాలా ఆలోంచించి నిర్ణయం తీసుకోండి. ఇచ్చిన ఆరు వాగ్దానాలు అమలు చేస్తాం.ఇప్పటికే .ప్రతి నెల పేద వారికి ఉచితంగా రేషన్ బియ్యం కిట్ అందిస్తున్నాము..సమస్య ఏదైనా మీకు సల్మాన్ ఖాన్ తోడుగా ఉంటాడు అన్నారు. ప్రజల అభిమానం తో వస్తే వివిధ పార్టీ నాయకులకు భయం మొదలైంది. బరిలో ఉంటాను. గెలిపించే బాధ్యత మీదేనని అన్నారు.

# నేను మీకు అండగా ఉంటా..

### ఎంత చదువుకుంటే అంతవరకు నేను చదివిస్తా...

- మానవత్వాన్ని చాటుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం..
- తన చిన్ననాటి స్నేహితుని అకాల మరణానికి కుటుంబాన్ని ఆదుకొని ఆర్థిక సహాయం ..
- పిల్లల చదువు చివరివరకు ఆర్థికంగా ఆదుకుంటానని భరోసా.
- నకిరేకలలో రాబోయే రోజుల్లో ఇల్లు కట్టిస్తానని హామీ...



**జయభేరి, నకిరేకల్ :**

దివంగత గాజుల భాస్కర్ అకాల మరణానికి చింతిస్తూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మానవత్వాన్ని చాటుకున్నాడు.. ఇక వివరాల్లోకెళితే తనతో చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు దివంగత గాజుల భాస్కర్ అకాల మరణానికి ఆ కుటుంబాన్ని ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారంగానే తన కుటుంబ సభ్యలను పిలిపించి ఇద్దరు ఆడపిల్లలు, ఒక బాబు ఎంతవరకు చదువుకుంటే అంతవరకు ఆర్థికంగా వెన్నంటే ఉంటానని.. మీరు మంచిగా చదువుకోవాలని వారికి భరోసా కల్పించారు. వెంటనే తను ఇచ్చిన మాట ప్రకారంగా ఆర్థిక సహాయాన్ని ఆడపిల్లకు అందజేశారు. దివంగత గాజుల భాస్కర్ మరణం రోజున పార్థివ దేహాన్ని సందర్శించి వీరికి ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వేముల వీరేశం ఆ బాధ్యతను బొప్పారం రాములు అనే వ్యక్తికి ఆ బాధ్యతను అప్పజెప్పారు.

అన్నట్టుగానే రాములు ఎమ్మెల్యే వీరేశం దగ్గరికి తీసుకువెళ్లి ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయాన్ని కల్పించడంలో ప్రధమ భూమికను పోషించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి కచ్చితంగా అండగా ఉంటానని ఎమ్మెల్యే వేముల వీరేశం చెప్పడంతో శోకసముద్రంలో ఉన్న ఆ కుటుంబం ఆనందంతో కన్నీటి భాష్పాలు చిందించారు. ఎంతైనా తన చిన్ననాటి స్నేహితుడు లేకపోవడం జీర్ణించుకోలేని ఎమ్మెల్యే వేముల వీరేశం ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలవడం నియోజకవర్గంలో మరింత అభిమానాన్ని కలిగించేలా చోటుచేసుకుంది.

## ఆ సినిమాపై వైకాపా తప్పుడు ప్రచారం

**జయభేరి, విశాఖపట్నం:**

పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఎమ్మెల్సీ నాగబాబు అన్నారు.విశాఖలో ఆయన మాట్లాడుతూ జనసేన కార్యకర్తలు ఈ కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. వైసీపీ నేతల ప్రవర్తన అర్థం కావడం లేదని అన్నారు. మరో 20 ఏళ్లు వారికి అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు. తనకు పదవులపై ఆశ లేదని, కార్యకర్తగానే ఉండాలని చెప్పారు. వైసీపీ అరాచకాలకు వ్యతిరేకంగా జనసేన కార్యకర్తలు పోరాటం చేయాలని ఎమ్మెల్సీ నాగబాబు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం సమన్వయంతో బాగా పనిచేస్తోందన్నారు. నెలకు 5-10 రోజులు ఉత్తరాంధ్రలోనే ఉంటానని, కార్యకర్తలతో సమావేశమవుతానన్నారు. త్వరలో జనసేన సభ్యత్వ నమోదు చేపడతామని, ఎక్కువ మంది ప్రజలు పార్టీలో చేరాలని చెప్పారు.



# కేశంపేటలో రూ.25 లక్షలతో విద్యుత్ లైన్ల ఆధునీకరణ పనులు ప్రారంభం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామస్తుల కృతజ్ఞతలు

**జయభేరి, కేశంపేట :**

కేశంపేట మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను ఆధునీకరించేందుకు రూ. 25 లక్షల అంచనా వ్యయంతో మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. గత 50 సంవత్సరాలుగా ఉపయోగంలో ఉన్న పాత విద్యుత్ లైన్ల కారణంగా తరచుగా ఏర్పడుతున్న అంతరాయాలకు ఈ పనులతో ముగింపు పడనుంది. ఈ నిధులను మంజూరు చేయించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామంలో విద్యుత్ సమస్యలపై కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే గ్రామంలో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్త స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు పాత వైర్లను మార్చడానికి నిధులు మంజూరు చేయించారు. అంతేకాకుండా గ్రామం విస్తరించిన ప్రాంతాలకు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసేందుకు కూడా నిధులు కేటాయించారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న ఈ సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విద్యుత్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ వీరేశం, కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కొండాపూర్ రేవ్ పార్టీ కేసులో ట్విస్ట్

- "ఎంపీ" స్టిక్కర్ వాహనం ఎవరిది?




**జయభేరి, హైదరాబాద్:**

హైదరాబాద్‌లోని కొండాపూర్ రేవ్ పార్టీ కేసులో ట్విస్ట్ వెలుగు చూసింది. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న కారుపై ఎంపీ స్టిక్కర్ దర్శనమిచ్చింది. దీంతో పోలీసులు అవాక్కయ్యారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న కారుపై "ఎంపీ" స్టిక్కర్ కనిపించడం, పలు అనుమానాలకు తావిస్తోంది. ఇక, రేవ్ పార్టీ నిర్వహించిన అశోక్ నాయుడును ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ రేవ్ పార్టీలో ముఖ్యమైన వ్యక్తిగా అశోక్ ఉన్నారు. వివరాల ప్రకారం.. ఆదివారం కొండాపూర్ ఎస్ వి,సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో రేవ్ పార్టీ నిర్వహిస్తుండగా పోలీసులు దాడి చేసి 11 మందిని అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి భారీగా గంజాయి, డ్రగ్స్‌ని స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో పాల్గొన్న వారు ఏపీకి చెందిన వారిగా గుర్తించారు. విజయవాడకు చెందిన నాయుడు అలియాస్ వాసు, శివంనాయుడు కొంతమంది అమ్మాయిలను తీసుకొచ్చి, యువకులతో ఎంజాయ్ చేయిస్తున్నారు. వీరిని ఎస్టీఎఫ్ బీ టీమ్ పట్టుకుంది. ఆ తర్వాత శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్టు సీఐ సంధ్య తెలిపారు. వీరి వద్ద నుంచి 2 కేజీల గంజాయి, 50 ఓజీ కుష్ గంజాయి, 11.57 గ్రాముల మ్యాజిక్ ముష్రూమ్, డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆరు కార్లు, 11 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. అయితే, వీకెండ్ సందర్భంగా రేవ్ పార్టీని నిర్వహించింది అశోక్ నాయుడు అని పోలీసులు తేల్చారు. రేవ్ పార్టీ సందర్భంగా రెండు కార్లను సీజ్ చేసిన పోలీసులు.. అందులో ఒక ఫార్చ్యూనర్ కారుకు లోక్‌సభ ఎంపీ స్టిక్కర్ ఉండటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఆ కారులో ఎవరు వచ్చారు? ఆ ఎంపీ పేరేంటి? ఆయనే వచ్చారా లేక ఆ కారులో ఆయన బంధువులెవరైనా వచ్చారా? అన్న అంశాలపై పోలీసులు దర్యాప్తు చేశారు. అశోక్ నాయుడికి రాజకీయ నేతలతో ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# తిరుపతి, షిర్డీ మధ్య 18 ప్రత్యేక రైలు



**జయభేరి, హైదరాబాద్, జూలై 28 :**

భక్తులకు ఐఆర్‌సీటీసీ గుడ్ న్యూస్ చెప్పింది. ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుపతి, షిర్డీ మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడిపించాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. ఈ రెండు సిటీల మధ్య 18 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ఆగస్టు 3వ తేదీ నుంచి సెప్టెంబర్ 29 వరకు ఈ రైల్వే సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలిపింది.

**ప్రత్యేక రైళ్లు నడిచే షెడ్యూల్ ఇదే..**

ప్రతి ఆదివారం ఉదయం 4 గంటలకు తిరుపతి నుంచి తిరుపతిసాయినగర్ షిర్డీ రైలు (07637) బయల్దేరి, మరుసటి రోజు ఉదయం10.45 గంటలకు షిర్డీ చేరుకోనుంది. ప్రతి సోమవారం రాత్రి 7.35 గంటలకు షిర్డీతిరుపతి రైలు (07638) బయల్దేరి, మంగళవారం అర్ధరాత్రి 1.30 గంటలకు తిరుపతి చేరుకోనుంది. ఆగస్టు 3వ తేదీ నుంచి సెప్టెంబర్ 29 వరకు ప్రతి వారం ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి.

**స్పెషల్ రైళ్లు ఆగే స్టేషన్ల జాబితా**

రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, లింగంపల్లి, వికారాబాద్, జహీరాబాద్, బీదర్, బాల్కి, ఉద్గిర్, లాతూర్ రోడ్డు, పర్లి, గంగఖేర్, పర్బని, సేలు, జాల్నా, ఔరంగాబాద్, నాగర్‌సోల్, మన్మడ్, కోపర్‌గావ్ స్టేషన్లలో ఆగనుంది.

# బిఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి సిగ్గులేదు కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి సోయిలేదు

- గోదావరి పరివాహక ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను రానున్న ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలి
- బీఎస్పీకి ప్రజలు అధికారం ఇవ్వడం ద్వారానే గోదావరి పరివాహక ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరింపబడతాయి



**జయభేరి, చర్ల, జులై 28 :**

చర్ల మండలంలోని లింగాపురం గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ లింగాపురం సెక్టార్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండాచరణ్ హాజరయ్యారు ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించడంలో గతంలో రెండు సార్లు ప్రభుత్వం వెలగబెట్టిన బిఆర్ఎస్ ఇప్పుడు పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ విఫలమయ్యాయని స్థానికంగా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి సిగ్గు లేదని కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి సోయలేదని విమర్శించారు 10 సంవత్సరాలు పరిపాలన వెలగబెట్టినప్పుడు బిఆర్ఎస్ పరిష్కరించలేని సమస్యలను అదే బిఆర్ఎస్ నాయకత్వం ఇప్పుడు కాంగ్రెస్‌నీ ఆ సమస్యలు పరిష్కరించమని కోరడం సిగ్గులేని తనమని మండిపడ్డారు ఎన్నేళ్లు పరిపాలించిన ప్రజా సమస్యల పరిష్కరించలేనటువంటి సోయలేని తనంలో కాంగ్రెస్ నాయకత్వం ఉన్నదని ధ్వజమెత్తారు. ఈ రెండు పార్టీలకు ప్రజలు అధికారం ఇవ్వడం అనేది ఈ ప్రాంతానికి శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు వరద బాధితులకు ఐదు సెంట్లు ఇంటి స్థలం ఇస్తానని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిందని అది ఇప్పటివరకు నెరవేర్చలేదని అన్నారు కరకట్ట ప్రతిపాదన పెట్టి కోరేగడ్డ భూములను ముంచే దిశగా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిందని అన్నారు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం కరకట్ట నిర్మాణం కాకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యే పోదాం వీరయ్య నాడు కరకట్టని కట్టనీయకుండా నిలిపివేశాడని దాని కారణంగా వరద తీవ్రతమై ప్రజలు మరిన్ని ఇబ్బందులు పడేటువంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు వరదలు వచ్చి ప్రతి సంవత్సరం ప్రజలు హరివాస పడుతున్న ఇప్పటివరకు ఈత వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించలేదని అన్నారు చిత్తశుద్ధి లేనటువంటి ఈ పార్టీలను రానున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని గోదావరి పరివాహక ప్రాంత సమస్యలు పరిష్కరించాలని లక్ష్యంగా పనిచేస్తున్న బీఎస్పీ పార్టీకి ప్రజలు అధికారం ఇవ్వాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి సామల ప్రవీణ్ పార్టీ మండల కోశాధికారి చెన్నం మోహన్ పార్టీ ఈసీ మెంబర్ పార్టీ లింగాపురం సెక్టర్ అధ్యక్షులు కొండ కౌశిక్ లింగాపురం సెక్టర్ ప్రధాన కార్యదర్శి పంబి కుమారి లింగాపురం సెక్టార్ కార్యదర్శి పరవ లక్ష్మణ్ లింగాపురం సెక్టర్ కార్యదర్శి లక్ష్మి, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో మానవత్వాన్ని చూపించిన ట్రస్ట్ కార్ యజమాని

- ఆపదలో ఆదుకున్న మానవత్వం..
- నాచారంలో ట్రస్ట్ కార్ పేరుతో సమాజ సేవ చేస్తున్న మహమ్మద్ రోషన్....
- కలికాలంలో మానవత్వం అంకితభావం చూపించిన మహమ్మద్ రోషన్...



**జయభేరి, నాచారం, జూలై 27 :**

మానవత్వానికి చిరునామా... మంచితనానికి మారుపేరు... కొంచం సహాయం చేద్దాం.. అంటే ఎవరు రారు.. కానీ.. ఈ మానవ సమాజంలో అందరూ ఉందరు కొందరే.. అందుకే మానవత్వానికి నిర్వచనం ట్రస్ట్ కార్స్ యజమాని మహమ్మద్ రోషన్. ఎదుటి వ్యక్తులు ఆపదలో ఉంటే ఆదుకొనే తత్వం అందరికీ ఉండదు.. వందల్లో కొందరికే అంకితభావం ఉంటది.. ఆ కోవకే చెందిన నాచారంలో ట్రస్టు కార్ పేరుతో ఇంటింటికి కారు అనే నినాదంతో శనివారం,ఆదివారం కారు మేలా నిర్వహిస్తూ అందరికి చౌక గా కార్లను అందిస్తున్న ట్రస్ట్ కార్ యజమాని మహమ్మద్ రోషన్.. ఇదంతా ఎందుకు అంటే.. గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్ పట్టణం వర్షపు నీటిలో కాలనీ అన్నీ జలమయంతో సిటీ అంతా



ట్రాఫిక్ కావడంతో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో నాచారం లోని ట్రస్ట్ కార్ యజమాని తనతోటి సిబ్బందితో ఏకంగా ట్రాఫిక్ పోలీస్‌ల వర్షం ను కూడా లెక్కచేయకుండా.. ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తూ..వచ్చిపోయే వాహనాలను కంట్రోల్ చేస్తూ.. సేవ చేయడం అతనికీ చెల్లు.. అందులో సందేహమే లేదంటూ.. స్థానిక ప్రజలు నాయకులు వచ్చి పోయే ప్రజల మన్ననలు పొందుతున్న.. ఈ మానవత్వం కలిగిన వ్యక్తిని మనందరం ఆచరిస్తే అందరికీ మేలు చేసిన వాళ్లవడం లో సందేహమే లేదు... ఇది సత్య.. తనకు వచ్చిన టాలెంట్ తో పదిమందికి సహాయం చేస్తు మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తున్న ట్రస్ట్ కార్ యజమాని మహమ్మద్ రోషన్ నిజానికి కలికాలంలో మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచారు.

# పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు మంజూరు


**జయభేరి, ఘట్కేసర్ :**




ఘట్కేసర్ మున్సిపల్ ఇందిరమ్మ ఇండ్ల కోమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, B బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, అధ్యక్షులు Mముత్యాలు యాదవ్. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పేద మధ్య తరగతి ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నది ప్రజా పాలన ప్రభుత్వం ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహోతర కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు NFC నగర్, చందుపట్ల గూడా లో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ MLA మల్లీపెద్ది సుదీర్ రెడ్డి సహకారంతో శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ రమేష్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు వెంకట్ నారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, sc సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, sc సెల్ ప్రధానకార్యదర్శ సునీల్, nsui సాయి చరణ్, వార్డ్ అధ్యక్షులు కిషన్, చందు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు సత్తి రెడ్డి, భవాని, హీరాలల్, నర్సింహా రెడ్డి, బాబు, లాజదురుస్, వివేక్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు,

# టీసీఎస్ నుంచి 12 వేల ఉద్యోగాలు

**జయభేరి, బెంగళూరు, జూలై 28:**




సాఫ్ట్‌వేర్ రంగం అనిశ్చితిగా మారుపేరుగా మారిపోతుంది. కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడు ఎన్ని కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తున్నాయో అంత కంటే ఎక్కువ ఉద్యోగాలు కూడా పోతున్నాయి. తాజాగా ఏఐ కారణంగా ఒక్క కంపెనీ నుంచే ఏకంగా 12 వేల ఉద్యోగులు ఇంటికి పోవాల్సిన పరిస్థితి నెలకొంది. భారతదేశపు అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 2026 ఆర్థిక సంవత్సరంలో తన ఉద్యోగులను 2 శాతం తగ్గించుకోనుంది. ఇది ప్రధానంగా మధ్య, సీనియర్ మేనేజ్‌మెంట్‌పై ప్రభావం చూపుతుందని కంపెనీ ఆదివారం తెలిపింది. కొత్త మార్కెట్లలోకి ప్రవేశించడం, కొత్త టెక్నాలజీలో పెట్టుబడి పెట్టడం, AIని అమలు చేయడం వంటి కారణాల వల్ల కంపెనీ సిబ్బందికి తిరిగి శిక్షణ ఇవ్వడం, తిరిగి నియామకం చేయడం వంటివి చేస్తోంది. అయితే ఈ ప్రక్రియలో భాగంగా దాదాపు 12,200 ఉద్యోగాలను తొలగించనున్నట్లు తెలిపింది. "మా క్లయింట్లకు అందించే సేవలపై ఎటువంటి ప్రభావం ఉండకుండా చూసుకోవడానికి ఈ ప్రక్రియను తగిన జాగ్రత్తతో ప్లాన్ చేస్తున్నాం" అని కంపెనీ వెల్లడించింది. బలహీనమైన డిమాండ్, నిరంతర ద్రవ్యోల్బణం, US వాణిజ్య విధానాలపై కొనసాగుతున్న అనిశ్చితి కారణంగా భారతదేశపు 283 బిలియన్ డాలర్ల ఐటీ రంగం క్లయింట్లు అనవసరమైన సాంకేతిక వ్యయాన్ని వెనక్కి తీసుకోకుండా ఉండటాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ నెలలో క్లయింట్ నిర్ణయం తీసుకోవడంలో, ప్రాజెక్ట్ ప్రారంభంలో జాప్యాలు జరిగాయని TCS చీఫ్ ఎగ్జిక్యూటివ్ కె కృతివాసన్ అన్నారు.



# మహిళా అదృశ్యం

లక్ష్మారెడ్డి పాలెం, పెద్ద అంబర్పేటకు చెందిన ఇరుగు మౌనిక భర్త రాజు, వయసు 25 సంవత్సరాలు అను ఆమెకి ఇరుగు రాజుతో వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడం వల్ల గత రెండు సంవత్సరాల నుండి ఇరుగు మౌనిక తన తల్లి అయినా పత్తేపురం మీనమ్మ దగ్గర లక్ష్మారెడ్డి పాలెం నందు ఉంటుంది. తేదీ 27నాడు ఉదయం 06:00 గంటలకు బయటకు వెళ్ళొస్తాను అని చెప్పి ఇంట్లో నుంచి ఇరుగు మౌనిక బయటికి వెళ్లడం జరిగింది. తిరిగి ఎంత సమయం అయినప్పటికీ ఇంటికి తిరిగి రాకపోయే వరకు పత్తేపురం మీనమ్మ తన కూతురు గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల దగ్గర వెతికిన ఎటువంటి ఆచూకీ లభించలేదు. ఇరుగు మౌనిక ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అని వస్తుంది అని, తన కూతురిని వెతికి పెట్టగలరు అని పత్తేపురం మినమ్మ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయనైనది. పత్తేపురం మినమ్మకి ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి. ఇరుగు మౌనిక రెండవ కూతురు.

# మహిళా కనపడుట లేదు



**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శంకర్ యాదవ్ దరకస్తూ మేరకు తన యొక్క బార్య సంజు దేవి యాదవ్ (25), శ్రీశ్రీ నగర్, హుడా పార్క్ దగ్గర తన యొక్క ఇంటి నుండి తేది 27, సాయంత్రం 17:44 గంటలకు మెడిసిన్ తీసుకు వస్తానని వెళ్ళి మరల ఇంటికి తిరిగి రాలేదు. ఈ విషయం పై మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనధి.



## అబద్ధం చెప్పిన లోకేష్ కనగరాజ్..
# కూలీ ట్రైలర్ వచ్చేస్తుందిగా..!

సూపర్‌స్టార్ రజినీకాంత్ సినిమా వస్తోంది అంటే అభిమానుల్లో ఉత్సాహం ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశవ్యాప్తంగా కాకుండా విదేశాల్లోనూ ఆయనకు కోట్లాది మంది ఫ్యాన్స్ ఉన్నారు. సినిమా టాక్ ఎలా ఉన్నా కూడా, తొలిరోజే థియేటర్ల వద్ద హౌస్‌ఫుల్ బోర్డులు పెట్టించడం రజనీకి మాత్రమే చెల్లుతుంది. 2024లో 'వెట్టయాన్'తో అలరించిన రజినీకాంత్, ఇప్పుడు యువ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కలిసి చేసిన 'కూలీ'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది . ఆగస్టు 14న వేలాది థియేటర్లలో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్ పిక్చర్స్ సిద్ధమవుతోంది. అయితే అదే రోజున ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మల్టీస్టారర్ మూవీ 'వార్ 2' కూడా విడుదలవుతోంది. ఈ రెండు భారీ సినిమాలు ఒకే రోజు విడుదల కావడం, బాక్సాఫీస్ వద్ద ఏ సినిమా పైచేయి అవుతుందో అనే ఉత్కంఠను పెంచుతోంది. సాధారణంగా సినిమా విడుదలకు ముందు ట్రైలర్ విడుదల చేయడం ప్రమోషన్స్‌లో భాగం అనే విషయం తెలిసిందే. అయితే 'కూలీ'కు దర్శకుడు లోకేష్ కనగరాజ్ ట్రైలర్ విడుదల చేయకుండా, డైరెక్ట్‌గా సినిమాను థియేటర్లో చూసి ఎంజాయ్ చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ స్టేట్‌మెంట్ అభిమానులకి కొంత నిరాశ కలిగించింది. అయితే తాజాగా మేకర్స్ నిర్ణయం మార్చుకుని, ఆగస్టు 2న ట్రైలర్‌ను రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. సోమవారం రాత్రి సన్ పిక్చర్స్ ట్వీట్ చేయడంతో రజినీ అభిమానుల్లో ఆనందం ఊపందుకుంది. ఈ సినిమా ఎల్‌సీయూలో భాగంగా వస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా ఇటీవల వచ్చిన 'మోనికా' సాంగ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఈ పాటలో పూజా హెగ్డే కన్నా ఎక్కువగా మలయాళ నటుడు సాబిన్ షాహిర్ డ్యాన్స్ హైలైట్‌గా నిలిచింది.ఈ చిత్రానికి సంబంధించిన తెలుగు థియేట్రికల్ రైట్స్‌ను రూ.44 కోట్లకు దగ్గుబాటి సురేష్‌బాబు, సునీల్ నారంగ్ కలిసి కొనుగోలు చేశారు. ఇది భారీ డీల్‌గా పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది.'కూలీ' సినిమాలో అక్కినేని నాగార్జున, సత్యరాజ్, శ్రుతి హాసన్ ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. అలాగే బాలీవుడ్ స్టార్ ఆమీర్ ఖాన్ ఒక స్పెషల్ క్యామియో రోల్ చేస్తుండటం మూవీపై అంచనాలను రెట్టింపు చేస్తోంది. రజినీకాంత్ vs ఎన్టీఆర్‌హృతిక్ రోషన్.. ఆగస్టు 14న థియేటర్లలో అసలైన పోటీకి దిగబోతున్నారు. ఎవరు

# సెప్టెంబర్‌లో కొత్త సినిమా షురూ



ఏడు పదుల వయసులో కుర్రహీరోలకు ధీటుగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు మెగాస్టార్ చిరంజీవి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న రెండు సినిమాలు సెట్స్‌పై ఉన్నాయి. వాటిలో వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న 'విశ్వంభర' చిత్రం రీసెంట్‌గా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ ఏడాది చివర్లో సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇక మరో సినిమా 'మెగా 157' సంక్రాంతి రిలీజ్ కోసం చకచకా చిత్రీకరణ జరుపుకుంటున్నది. దర్శకుడు అనిల్ రావిపూడి తనదైన శైలిలో జనరంజకంగా సినిమాను తీర్చిదిద్దే పనిలో ఉన్నారు. ఇదిలావుంటే.. పనిలోపనిగా తన 158వ సినిమాకు కూడా రంగం సిద్ధం చేసుకుంటున్నారు మెగాస్టార్. బ్లాక్‌బస్టర్ 'వాల్తేరు వీరయ్య'ను తనకిచ్చిన కేఎస్.రవీంద్ర(బాబీ) ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారని సమాచారం. సెప్టెంబర్‌లో ఈ సినిమాకు కొబ్బరికాయ కొట్టనున్నట్టు తెలుస్తున్నది. కార్తీక్ ఘట్టమనేని ఈ పానిండియా చిత్రానికి సినిమాటోగ్రఫీ అందించనున్నారట. ఈ సినిమా నిర్మాత, తదితర విషయాలు తెలియాల్సివుంది.

# అందంతో చంపకంటున్న ఫ్యాన్స్!




ఉప్పెన సినిమాతో తెలుగు వెండి తెరకు పరిచయమైన ముద్దుగుమ్మ కృతి శెట్టి. మొదటి సినిమాలోనే తన అందంతో టాలీవుడ్ ఆడియన్స్ మనసు దోచుకుంది ఈ అమ్మడు. బేబమ్మగా తెలుగు కుర్రకారు డ్రీమ్ గర్ల్‌గా మారిపోయింది. ఎంట్రీ ఇవ్వడంతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడంతో ఈ అమ్మడుకు ఆఫర్స్ క్యూ కట్టాయనే చెప్పాలి. బంగార్రాజు, కస్టడీ, శ్యామ్ సింగ రాయ్, మనమే, ఈ అమ్మాయి గురించి మీకు చెప్పాలి. ది వారియర్, మాచర్ల నియోజక వర్గం వంటి చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే ఈ ముద్దుగుమ్మ చేసిన సినిమాల్లో బంగార్రాజు, ఉప్పెన సినిమాలు బ్లాక్ బస్టర్‌గా నిలవగా మిగితా సినిమాలు మాత్రం అంత బజ్ క్రియేట్ చేయలేకపోయాయి. ముఖ్యంగా చెప్పాలంటే చేసిన ప్రతి సినిమా డిజాస్టర్‌గా మిగిలిపోయాయి. దీంతో ఈ అమ్మడుకు టాలీవుడ్‌లో ఆఫర్స్ రాకపోవడంతో తమిళ్, కన్నడ ఇండస్ట్రీస్ పై కన్నేసింది ఈ బ్యూటీ. ప్రస్తుతం అక్కడ వరస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఓవైపు సినిమాలు చేస్తూనే, మరో వైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది కృతి. ఎప్పటికప్పుడు వరస ఫొటో షూట్స్ చేస్తూ.. తన అందంతో మతి పోగొడుతుంది. తాజాగా ఈ బ్యూటీ, రెడ్ చీరలో అందంగా రెడీ అయ్యి పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోల్లో ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంత క్యూట్‌గా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో ఉల్లి పొరలాంటి చీరలో అందాలతో ఆగం చేయకు కృతి అని కొందరు కామెంట్స్ చేస్తే, మరికొందరు మాత్రం, రెడ్ చీరలో చాలా క్యూట్ గా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.



# రాత్రికి రాత్రే స్టార్ హీరోయిన్

మొదటి భర్తతో విడిపోయిన అనంతరం పూజా బెనర్జీ.. టీవీ నటుడి నటుడు కునాల్ వర్మతో మూడేళ్లు డేటింగ్ చేసింది. 2017లో వీరిద్దరికి నిశ్చితార్థం జరగ్గా.. 2020లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆలోగానే కరోనా లాక్‌డౌన్ రావడం అది కుదరలేదు. అయితే పెళ్లి కాకుండానే పూజా ఓ బిడ్డకు జన్మనించింది. ఆపై కునాల్ వర్మను రహస్యంగా పెళ్లి చేసుకుంది. ఆపై తన పెళ్లి ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఫ్యాన్స్‌తో పంచుకుంది. 'దేవోన్ కే దేవ్ మహాదేవ్' సిరీస్‌లో పార్వతి దేవి పాత్రను, 'జగ్ జనని మా వైష్ణో దేవి' సిరీస్‌లో మాతా వైష్ణో దేవి పాత్రను పోషించి.. మంచి గుర్తింపు తెచ్చుకుంది పూజా బెనర్జీ. 'రోడీస్', 'కామెడీ సర్కస్', 'బిగ్ బాస్' వంటి రియాలిటీ షోలలో పాల్గొంది పూజా. ఈమె బెంగాలీ, మరాఠీ, హిందీ, తెలుగు చిత్రాలలో కూడా పని చేసింది. పూజా బెనర్జీ 15 సంవత్సరాల వయసులోనే ఇంటి నుంచి పారిపోయింది. ఆమె తన ప్రియుడు అరుణోయ్ చక్రవర్తిని 2004లో వివాహం చేసుకోగా.. వీరిరువురూ ఆపై 9 సంవత్సరాల తర్వాత 2013లో పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నారు. అరుణోయ్‌తో విడాకులు తీసుకున్న తర్వాత పూజా బెనర్జీ తన నటనపై ప్రత్యేక దృష్టి పెట్టింది. 'దేవో కే దేవ్ మహాదేవ్' సిరీస్‌లో పార్వతి దేవిగా నటించి రాత్రికి రాత్రే స్టార్ అయ్యింది. ఆ తర్వాత ఆమె కెరీర్‌లో వెనక్కి తిరిగి చూసుకోలేదు. మంచి రోల్స్ చేస్తూ బుల్లితెరపై ఎంతోమంది ఫ్యాన్స్‌ను సంపాదించింది.

# విజువల్ మాయాజాలంతో ఆకట్టుకుంటున్న అవతార్ 3 ట్రైలర్..




హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన విజువల్ వండర్ అవతార్ 3 సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అవతార్ మొదటి రెండు భాగాలు విశేష ఆదరణ పొందిన నేపథ్యంలో అవతార్ 3 కూడా తప్పక ప్రేక్షకులని ఆకట్టుకుంటుందని విశ్వసిస్తున్నారు. అవతార్: ఫైర్ అండ్ యాష్ టైటిల్‌తో మూడో భాగం ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ చిత్రం డిసెంబరు 19న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో అవతార్ 3 ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. జేమ్స్ కామెరూన్ విజువల్ మాయాజాలం ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది.

ట్రైలర్‌లో కొత్త అగ్ని నేవీ తెగలు, పాండోరా మళ్ళీ ఎదుర్కొంటున్న మానవ ముప్పు, కొత్త ఎమోషనల్ కోణాలని చాలా అద్భుతంగా చూపించారు. ప్రస్తుతం ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచుతుంది. కొద్ది రోజుల క్రితం మూవీ విలన్ పాత్రగా పరిచయం కాబోతున్న 'వరంగ్' ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు. అగ్ని శక్తులతో కూడిన నేవీ గణానికి చెందిన వరంగ్ పాత్ర చాలా మిస్టీరియస్‌గా, ఇంటెన్స్‌గా ఉండబోతున్నట్లు సినీ ప్రియులు భావించారు. ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ రాగా, ఇప్పుడు ట్రైలర్ కూడా ఎంతగానో ఆకట్టుకుంటుంది. దర్శకుడు జేమ్స్ కామెరూన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ పార్ట్‌లో కొత్త విలన్లు తెరపైకి రానున్నారు.

ఇప్పటికే మానవ ప్రపంచంతో జేక్ ఫ్యామిలీ రెండుసార్లు పోరాడింది. కానీ ఈసారి 'యాష్ వరల్డ్' లోని తెగలతో తలపడాల్సి వస్తుంది. పాండోరాలోని భిన్న భిన్న జీవన శైలుల మధ్య విభేదాలు, పోరాటాల్ని ఈసారి చూపించనున్నారని ఆయన తెలిపారు. 'అవతార్' మొదటి భాగం భూమితో, రెండో భాగం నీటితో ముడిపడిన కథలుగా సాగితే... మూడో భాగం అగ్నిని నేపథ్యంగా తీసుకుంది. పాండోరా చంద్రునిపై జరిగే యుద్ధం, అగ్నికీళ్ళు, కొత్త తెగల పోరాటాలు... ఇవన్నీ ఈ సినిమా ప్రధానాకర్షణగా నిలవనున్నాయి . జేమ్స్ కామెరూన్ తనదైన శైలిలో టెక్నాలజీని వినియోగిస్తూ సినిమా నిర్మాణం జరుపుతున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా, భారీ స్థాయిలో 160కి పైగా భాషల్లో విడుదల కానుంది. చిత్ర బృందం వెల్లడించిన వివరాల ప్రకారం, 'అవతార్ 4' ను 2029లో, 'అవతార్ 5' ను 2031 డిసెంబరులో విడుదల చేయనున్నారు. ఈ రెండు భాగాలు కూడా విజువల్ ఎఫెక్ట్స్ పరంగా, కథాపరంగా ప్రేక్షకులను మరోసారి అబ్బురపరిచేలా ఉంటాయని దర్శకుడు తెలిపాడు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com